Volume 11, Issue 4(4), April 2022

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

Editor in Chief
**Dr.K.Victor Babu**

Executive Editor
**Dr.Bashetty Latha**
(Special Issue of Conference **Volume 11, Issue 4(4), April 2022**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in



# K.V.R. GOVERNMENT COLELGE FOR WOMEN, AUTONOMOUS KURNOOL . A.P.


## VIJAYAGANGA ACADEMY, VIJAYAWADA, A.P.

# INTERNATIONAL WEBINAR

## INTERNATIONAL TELUGU WOMEN DEVELOPMENT & AWARENESS

## అంతర్జాతీయ తెలుగు మహిళా చైతన్య వికాసం

**Date : 04th, 05th March 2022, Friday, Saturday**



Organised by

**Department of Telugu,**

**K.V.R. Govt. College for Women (Autonomous), Kurnool**

**&**

**Vijayaganga Academy, Vijayawada**

# K.V.R. GOVERNMENT COLELGE FOR WOMEN, AUTONOMOUS
# KURNOOL . A.P.



## VIJAYAGANGA ACADEMY, VIJAYAWADA, A.P.

Chairperson

**Dr. M. Indira Shanti**

M.A., M.Phill, PH.D.,

Principal

Convenor

**Dr. Bashetty Latha**

**Sri Unnava Ganesh**

Co-Convenors

**Smt. G. Prameela**

**Dr. D. Parvathi Devi**

**Smt. R. Jaya Susheela**

**Dr. M. Nagamma**

# విషయసూచిక


1. మహాభారతంలో సావిత్రి పాత్ర వైశిష్ట్యం - డా॥ కసుకుర్తి. ఈశ్వరమ్మ 1
2. సాంకేతిక రంగంలో భారత మహిళ సాధికారత - డా. యస్.సునీత 4
3. డా॥ భూతపురి శ్రీకృష్ణ భారతం - రాయలని తీర్చిదిద్దిన నాగాంబ - రేచర్ల శ్రీలక్ష్మీ 10
4. తెలుగు సాహిత్యంలో - చాటు కవయిత్రులు - డా॥ బి. మల్లికార్జున రాజు 15
5. ఆదర్శ విలువలకు ప్రతీక దమయంతి - డా॥ బత్తుల అశోక్ కుమార్ 20
6. కన్యాశుల్కం - స్త్రీ పాత్ర - శ్రీమతి వి. చంద్రకళ 25
7. రివాజు తెలంగాణ కథ సంపుటి - స్త్రీ పాత్ర చిత్రణ - కళ్యాడపు శ్రావణ్ కుమార్ 30
8. విశ్వనాథవారి "నర్తనశాల" - స్త్రీ పాత్రలు - డా॥ చుక్కా యశోద 33
9. స్త్రీవాద సాహిత్యంలో స్త్రీల అభివృద్ధి - పరిశీలన - కె. రజిత 37
10. విముక్త కథల్లోని సీతపాత్ర - పరిశీలన - డా॥ కె. శ్యామలాదేవి 41
11. రాయలసీమ ముస్లిం మైనార్టీ స్త్రీల సమస్యలకు సంబంధించిన కథలు - పరిశీలన - డా. భీమినేని శివసాయి ప్రసాద్ 44
12. వెండి మేఘంలో అన్వర్ - చక్రహరి రమణ 49
13. దళిత కవిత్వంలో పురాణ స్త్రీల వర్ణనానైపుణ్యం - డా. రత్నశేఖర్ కట్టెపోగు 52
14. మహాభారతంలో ఆదర్శ మహిళామణులు - కందుల సావిత్రి 58
15. "నీలిక" కవిత - దళిత స్త్రీ సౌందర్యతత్వం - డా. గంధం అరుణ, డా. ఎ. రవీంద్రబాబు 64
16. భారతీయ తత్వం నందు స్త్రీ ప్రాశస్త్యం - డా॥ ఆర్. అరుణాదేవి 68
17. స్వాతంత్రోద్యమ కవయిత్రీమణులు మీకు వందనం - Dr.Y.V.CH. లీలా పద్మజ 72
18. తెలుగు సాహిత్య సమాజంలో స్త్రీల సమస్యలు - గుమ్మడిదల మురళీకృష్ణ 74
19. స్నేహశీలి త్రిజట - జి. చంద్రకళ 77
20. రాయలసీమ నవలలు - స్త్రీల సమస్యలు - మార్తల పవన్‌కుమార్ రెడ్డి 81
21. కట్టమంచి రామలింగారెడ్డి రచనల్లో మహిళా పాత్రల నైతికత - డా॥ ఎల్. కస్తూరి 85
22. ఆచార్య మహాసముద్రం దేవకి కథలు - పల్లెజీవన చిత్రణ - సిరిగిరెడ్డి గంగాదేవి 89
23. అంటరానివసంతం - స్త్రీపాత్రలు - డా॥ బి.శ్రీనివాసరావు 91
24. కాకతీయ సామ్రాజ్యం - రుద్రమదేవి పాత్ర - డా॥ ధీరావత్ లక్ష్మణ్ 93
25. ఓల్గా కథల్లో స్త్రీ పాత్రలు - డా॥ వి. కృష్ణవేణి 95
26. కవయిత్రి మొల్ల - డా॥ ఆర్.యస్. రవికుమార్ 100
27. బోన్సాయ్ బ్రతుకు కథలో స్త్రీ పాత్రచిత్రణ - షేక్ షానాజ్ బేగం 104
28. ఆధునిక తెలుగు కవిత్వంలో మహిళా స్పృహ - డా. నల్లపనేని విజయలక్ష్మి 108
29. ముస్లిం స్త్రీవాద కవిత్వం మానవతావాదం - డా. గుండిమెడ శ్రీనివాసరావు 115
30. సామాజిక విప్లవ చైతన్యమూర్తి - సావిత్రీబాయి పూలే - యస్. విద్యాసాగం 124

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
www.ijmer.in
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

# 27. బోన్సాయ్ బ్రతుకు కథలో స్త్రీ పాత్రచిత్రణ

షేక్ షానాజ్ బేగం
తెలుగు అధ్యాపకురాలు,
టి. అర్. అర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కందుకూరు, ప్రకాశం జిల్లా.
చరవాణి : 9441442274.
మెయిల్ : shaikshanazbegum@gmail.com

అబ్బూరి ఛాయాదేవి 1933 అక్టోబరు 13లో సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. 1951-53 మధ్య నిజాం కళాశాల నుండి ఎం.ఏ. చదివారు. 1953లో కాలేజీ మాగజైన్‌లో ప్రచురించిన అనుభూతి వీరి మొదటి కథ. ఛాయాదేవి వృత్తిరీత్యా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో డిప్యూటీ లైబ్రేరియన్‌గా పనిచేసి 1982లో స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. 1993లో వాసిరెడ్డి రంగనాయకమ్మ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. 1996లో మృత్యుంజయ పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ రచయిత్రి అవార్డు అందుకున్నారు. 2000 సంవత్సరంలో కళాసాగర్ పందిరి సాహితీ పురస్కారాలు అందుకున్నారు. 2005 సంవత్సరంలో తనమార్గం అనే కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్నారు. సమాజంలో స్త్రీలు అనుభవిస్తున్న నిశబ్దహింసను గురించి చాలా కథలు రాశారు. వాటిలో ప్రధానమైనవి ఉపగ్రహం, 'ఆయన కీర్తి వెనకాల', కర్త, కర్మ క్రియ, బోన్సాయ్ బ్రతుకు.

స్త్రీవాదం ప్రారంభదశలో రాసిన రచనలు తెలుగు సాహితీ రంగంలో ఉద్యమ రూపం పొందడానికి పూర్వం నుండి ఛాయాదేవి స్త్రీల జీవితాలను గురించి వేదనలతో కూడిన ఆలోచనాత్మక కథలు రాశారు. సమాజానికి అందించాల్సిన కథా సందేశాన్ని సూటిగా చెప్పానే సూచనకు ప్రాధాన్యమిస్తారు రచయిత్రి. ఛాయాదేవి కథలలో తనకు తెలిసిన జీవితం నుండే కథ రాస్తారు. కుటుంబాలలోని స్త్రీలు ఎదుర్కొనే సమస్యల గురించి, పురుషాధిక్యతకు లోబడిన స్త్రీల గురించి చాలా కథలు రాసారు. కొన్ని కథలు హిందీ, తమిళ, మరాఠి, కన్నడ, స్పానిష్ భాషలలోకి అనువదించబడ్డాయి. వీరి కథల్లో ప్రయాణం, సుఖాంతం, ఆఖరికి ఐదు నక్షత్రాలు, ఉడ్‌రోజ్ కథలు, బోన్‌సాయ్ బ్రతుకు చాలా ప్రసిద్ధిపొందాయి. ఆడపిల్లల పెంపకంలోను, మగపిల్లల పెంపకంలోను వివక్ష చూపిస్తూ ఆడవాళ్ళ బ్రతుకుల్ని బోన్సాయ్ చెట్టులా ఎదగనివ్వటం లేదని చెప్పే కథ బోన్‌సాయ్ బ్రతుకు.

**బోన్సాయ్ బ్రతుకు సంక్షిప్త కథ :**

ఈ కథ ఉత్తమ పురుషలో సాగుతుంది. ఈ కథను చెప్తున్న చెల్లెలు ఢిల్లీలో భర్తతో పాటు ఉంటుంది. ఆమె పెదాచదువు చదువుకొని భర్తతో పాటు ఉద్యోగం చేస్తుంది. ఆమె ఒక ఉత్తరం రావడంతో కథ ప్రారంభమవుతుంది. కథకురాలి అక్కయ్య కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామంలో నివసిస్తుంది. ఆమె భర్త వ్యవసాయం చేస్తుంటాడు. ఆమెకు 10 తరగతి చదివే కూతురుంది. ఆమె కాశీ, హరిద్వారం చూడాలని బయలుదేరి ఢిల్లీలోని తన చెల్లెలి ఇంటికి రావాలనుకుంటుంది.

అక్కను గుర్తుకు తెచ్చుకుంటూ గతాన్ని గుర్తుకు తెచ్చుకొంటుంది చెల్లెలు. ఆడపిల్లలకు చాకలిపద్దు రాసేటంతటి చదువు ఉంటే చాలు అని అక్కను ఐదవతరగతి వరకు మాత్రమే చదివించారు వాళ్ళ నాన్న. అన్నయ్యను బాగా చదివించారు. ఆడవారికి చదువు అనవసరం అని మగవారికి చదువు కావాలని తండ్రి నమ్మకం. అందుకే పెద్దకూతురిని చదువు మాన్పించేశాడు. ఆమెకు చదువు లేదు కాబట్టి పల్లెటూరి సంబంధం కుదిరింది. అక్కయ్య జీవితం వ్యవసాయానికి పిల్లల పెంపకానికి అంకితమైపోయింది. కథకురాలి తల్లి తన పెద్ద కూతురు పడుతున్న కష్టాన్ని చూసి జాలిపడేది. అక్కయ్యకు చదువు లేకపోవడంతో ఇన్ని కష్టాలు అని నిరంతరం బాధ పడుతుండేది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా ! అక్క పుట్టిన పది సంవత్సారలకు చెల్లెలు పుట్టింది కాలానుగుణంగా వచ్చిన మార్పులకు కథకురాలి తండ్రిలో మార్పు వచ్చింది ఆడపిల్లకు చదువు అవసరమా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

అనవసరమా అనే మీమాంస తొలగిపోయింది. తన రెండో కూతురిని చదివించడానికి ఏ మాత్రం సందేహించలేదు. చదువుకున్న తర్వాత ఆ చదువుకు సార్థకత్వం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో, అమెకు డబ్బుతో అవసరం లేకపోయినా ఉద్యోగంలో చేరింది.

అక్కయ్య చెల్లి ఇంటికి వస్తూ తన ఇంట్లో పండిన కూరగాయులు ఆవకాయ వడియాలు అన్నీ తెస్తుంది "ఉద్యోగానికి వెళ్ళి తిరిగివచ్చిన చెల్లెలు ఏమిటో ఈ వెధవ ఉద్యోగం ఒక్కోసారి మానివేయాలనిపిస్తుంది అక్కా" ఇంట్లోను ఆఫీసులోనూ తలకు మించిన పని చేయాల్సి వస్తుంది అంటుంది.

అప్పుడు అక్క నువ్వు అదృష్టవంతురాలివి హాయిగా చదువుకొని మగవాడితో సమానంగా చదువుకొని డబ్బు సంపాదిస్తున్నావు. దేహి అని ఒకరిని అడిగే అవసరం లేకుండా మొగుడి మీద అధారపడకుండా దర్జాగా బ్రతుకుతున్నావు అంటుంది. అక్కకు మొదటినుండి చదువంటే ఇష్టం. అయినా తండ్రి మాటను జవదాటలేక గతాన్ని తలుచుకొని బాధపడతుందని గ్రహించి అక్కను బాల్కనీలోకి తీసుకువెళ్ళి పూలకుండీలోని మొక్కలను చూపిస్తుంది. అవి చూసి అవాక్కయ్యింది అక్క ఇవేమిటే, తురాయిచెట్టును, దానిమ్మ చెట్టును పూలకుండీలలో వేశావు ఎట్లా మరగుజ్జులా మారిపోయాయో చూడు అంటూ బాధపడింది.

అక్కా దీన్ని బోన్సాయ్ పద్ధతి అంటారు అంది చెల్లెలు ఎంతో ఉత్సాహంగా బోన్సాయ్ పుట్టుపూర్వోత్తరాలను గురించి ఇలా చెప్పింది.

బోన్సాయ్ జపాన్, చైనా దేశాల సంస్కృతుల నుంచి ఈ మొక్కలు పుట్టుకొచ్చాయి. వీటిలో కాయలు కాసేవి, పువ్వులు పూసేవి ఉంటాయి. బోన్సాయ్ మొక్కల్ని ప్రత్యేకమైన నియంత్రిత వాతావరణ పరిస్థితుల్లో ఉత్పత్తి చేస్తారు. రావి, మర్రి, జువ్వి, చింత, సైకస్ సరుగుడు వంటి వృక్షజాతి మొక్కల్ని ముందుగా ఎంచుకోవాలి. వాటిని చిన్న కుండీలలో వేసి కొద్దిగా మట్టి, కొంచెం నీరు పోస్తూ కొమ్మలను రావాల్సిన విధంగా మలుస్తూ, కత్తిరిస్తూ ఉండాలి. వీటిని పదుల సంవత్సరాలు పెంచుతారు. కానీ మొక్కకు కావాల్సినంత పోషక విలువలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకోవాలి. చిన్న సైజు చెట్టుకు కాయలు కాయనిస్తే ఎంత చూడముచ్చటగా ఉంటుంది అనుకుంటున్నావు ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో ఈ చిన్ని వృక్షాన్ని పెంచడానికి, నిజంగా బోన్సాయ్ ఒక గొప్ప కళ అంటుంది. అమె అక్క పెద్దగా మెచ్చుకోకపోవడంటంతో చెల్లెలు నిరుత్సాహపడుతుంది.

ఇంతలో పెద్ద గాలి దుమారం పైకి లేస్తుంది. ఉన్నట్లుండి ఢిల్లీ నగరంలో గాలివాన మొదలైంది. బోన్సాయ్ మొక్కలు గాలివానకు పాడవుతాయని చెల్లెలు వాటిని జాగ్రత్త చేస్తుంది. కిటికీలో నుండి బయటకు చూస్తున్న అక్క చెల్లెల్ని పిలిచి ఒక తురాయి చెట్టును చూపి దాని క్రింద ఎంతమంది తలదాచుకున్నారో అది స్వేచ్ఛగా విశాలంగా సహజసిద్ధంగా పెరిగింది. ఎండలకు, వానలకు తట్టుకొని నిలబడుతుంది. కానీ నువ్వు పెంచుకున్న బోన్సాయ్ చెట్టు చూడదానికి ముచ్చటగా ఉంది సంసారపుపక్షపు స్త్రీలా ఎంత సుకుమారమో, దానిని వెయ్యి కళ్ళతో కాపాడాలి చిన్న గాలివానకు తట్టుకోలేదు. తానే ఒకరిమీద ఆధారపడినప్పుడు మరొకరికి నీడ ఏమివ్వగలదు? ఆడదానికి మగవాడికి పెంపకంలో ఉన్న తేడా వల్లనే ఆడదాని బ్రతుకు కూడా బోన్సాయ్‌లా మారింది అంటూ అక్క తాను బాధ పడుతుంది.

ఎప్పుడో మాతృస్వామ్య వ్యవస్థలో స్త్రీకి గౌరవం లభించిందేమో కానీ, ఏనాడూ స్త్రీలు సమాజంలో సమానంగా చూడబడలేదు. పురాణాలలోనూ, ఇతిహాసాలలోనూ, ప్రబంధాలలోనూ తక్కువగానే ఎక్కడో ఒక చోట తప్ప అంతగా గౌరవింపబడలేదు. ఎప్పుడూ ఒక శృంగార నాయికగానో, విలాసవస్తువుగానో, కుటుంబంలో మగ వారితో సమానంగా చూడబడలేదు. స్త్రీ ముఖ్యంగా మనుధర్మశాస్త్రం అమలులోనికి వచ్చిన తర్వాత చాలా అణచివేతకు అసమానతలకు గురి అయ్యింది. ఒకనాడు స్త్రీలకు చదువు అనవసరం అంది సమాజం. అనాడు ఎంతో మంది స్త్రీవిద్య ఆవశ్యకతను గురించి ఉద్యమాలు చేస్తే చివరికి చాకలి పద్దు రాసేటమంతటి చదువైనా చదివించారు. సమాజంలో మగపుట్టుక పుట్టినప్పటి నుండి వారి ఆలనాపాలన విషయంలో తల్లిదండ్రులు చాలా శ్రద్ధ చూపిస్తారు. వంశోద్ధారకుడని, బాగా చదివించాలని మగపిల్లలే తమ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

వారసులని ఎంతో ఎత్తులో ఎప్పుడో పెట్టేశారు. ఆడపిల్లలు ఒకవేళ చదువుకున్న ఎన్నో ఆంక్షలు ఒప్పుందాలకు కట్టుబడి చదువుకోవాల్సి వచ్చేది.

ఈ కథలోని వస్తువు జండర్ వివక్ష. జీవితంలో అన్ని అంశాలలోనూ, పురుషులను స్త్రీలను వేరు వేరుగా చూసి తక్కువ స్థాయి వ్యక్తిగా చూపడాన్ని ఇలా అంటారు ఫ్రెంచి స్త్రీవాద రచయిత్రి సిమోన్ దబోవా స్త్రీలు స్త్రీలుగా పుట్టరు. తయారు చేయబడతారు.

ఈ కథలో ప్రతీకాత్మకంగా రెండు మొక్కలతో కథను చెప్పడం జరిగింది. కథావస్తువుకు కేంద్రమైన ప్రతీక బోన్సాయ్ మొక్కలు. ఇవి నిరంతరం "కత్తిరించబడి" ఎదుగుదల లేకుండాపోతున్న స్త్రీల జీవితాలకు ప్రతీకలు. సంసారపక్షంగా అని ఛాయాదేవి మాటల్లో అంతరార్థం లేకపోలేదు. ఈ బోన్సాయ్ మొక్కలు స్వతంత్రంగా బ్రతకలేవు. ఎప్పుడూ వాటిని కనిపెట్టుకొని చూసుకుని ఉంటూనే అవి అందంగా కనబడతాయి స్త్రీలల్లా. ఆడపిల్లలకు చదువు అవసరం. చదువు లేకపోతే మంచి సంబంధాలు రావు, ఉద్యోగాలు రావు, ఆర్థిక స్వాతంత్ర్యం ఉండదు కాబట్టి ఇతరులపై ఆధారపడి బ్రతకవలిసి వస్తుంది బోన్సాయ్ మొక్కలా' ఇలా ఉండబట్టి స్త్రీలు మానసిక ఎదుగుదల లేకుండా తమ జీవితం ఇంటి చాకిరీకి, భర్తకు, పిల్లలకు పరిమితమౌతున్నారు. ఎప్పుడూ ఏదో కోల్పోయినట్లుగా అసంతృప్తితో జీవితాంతం బ్రతకవలిసివస్తుంది. ఇతరులపై ఆధారపడిన వారి జీవితాలు బోన్సాయ్ మొక్కలాగా అవుతాయి.

వీధిలో స్వేచ్ఛగా పెరిగి అన్ని రకాల వాతావరణాలకు తట్టుకొని ఇతరులకు నీడనిచ్చే చెట్టుగా తురాయి చెట్టును మగవారికి ప్రతీకగా చూపించారు ఛాయాదేవి. ఈ కథలో గాలి దుమారాన్ని కూడా ఒక ప్రతీకగా చూపారు ఛాయాదేవి. స్త్రీ తన జీవితంలో ఎదుర్కోవాల్సిన సమస్యలకు సవాళ్ళకు సంకేతం.

**ముగింపు :**

స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాన్ని చూడకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని, ఇద్దరినీ సమానంగా చదివించి వారి బ్రతుకు వారే స్వతంత్రంగా జీవించేటట్లు చూడాలనేదే రచయిత్రి ఉద్దేశ్యం. బోన్సాయ్ మొక్కలను పెంచినట్లు ఆడపిల్లలపై ఆంక్షలు విధించకుండా స్వతంత్రంగా ఆలోచించేటట్లు, పెంపకంలో తేడాలు చూపకూడదనే రచయిత్రి ఉద్దేశ్యం. ఛాయాదేవి స్త్రీ వాద పూర్వ రంగానికి చెందిన వారు కావడం వలన అనాటి తాను నివసిస్తున్న సమాజంలోని వివక్షను తెలియచేశారు. అయి రచయిత్రి కథలో అక్క పాత్ర ద్వారా మార్పుకు శ్రీకారం చుట్టారు. అక్క తన పట్ల జరిగింది తన కూతురికి జరగకుండా ఉండాలని ఉన్నత చదువులు చదివించడానికి సిద్ధపడింది. అయితే ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి చాలా వరకు మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల నైతేనేమి, చదివించి ఉద్యోగాలు చేయిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీని స్త్రీ పురుషులను కుటుంబం కానీ సమాజం గాని చూసే చిన్నచూపు ఇప్పటికి చూస్తేనే ఉన్నాం. తప్పు పురుషుడు చేసినా అందరూ అతన్నే సమర్థిస్తారు. ఇప్పటికీ మగపిల్లలు పుట్టలేదని, ఆడపిల్లలు వారసులు కారని మగపిల్లలను కనేటంతవరకు సంతానోత్పత్తి కావాలనే వారు ఉన్నారు. ఆడపిల్లలు పుడితే అది స్త్రీలదే తప్పు అని. ఆడవాళ్ళను హింసించే వారు ఉన్నారు, ఆడపిల్లలకు పెద్ద చదువులు ఎందుకు ? అని ప్రశ్నించే వారు ఉన్నారు. ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనూ మగపిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించేవారు ఉన్నారు. ఆడవాళ్ళు మేము చాలా అభివృద్ధిని సాధించేసాము. బాగా చదువుకుంటున్నాము. ఉద్యోగాలు చేస్తున్నాము, చట్ట సభల్లో ఉన్నాము. అని ఎంతగా మొత్తుకున్న ఆడవారి బ్రతుకులు తురాయి నీడలోనే ఆశ్రయం పొందుతున్నామనేది నమ్మలేని సత్యం. ఇంకా చాలామంది స్త్రీలు ఉద్యోగాలు చేసుకుంటున్న మీ జీతమెంత? అని అడిగితే, ఏమో నాకు తెలియదు. నాకు ఏ.టి.యం. కార్డు తీయడం కూడా రాదు. నా ఏ.టి.యం. కార్డు మా ఆయన దగ్గరే ఉంటుంది. ఆయనే నాకు ఖర్చులకు డబ్బులిస్తూ ఉంటాడు. ఏది కావాలన్నా ఆయనే తెస్తాడు. అనే మహిళా ఉద్యోగులు ఇప్పటికీ ఉన్నారంటే, మనం తురాయి చెట్లలాగా స్వేచ్ఛగా, స్వతంత్రంగా బ్రతుకుతున్నామా అనేది ప్రశ్నార్థకమే ? ఏది ఏమైయినా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

జెండర్ పరంగా ప్రస్తుతం ఏ కొద్ది మందిలో తప్ప చాలావరకు కథలోని తండ్రిలా మారి బాగానే చదివిస్తున్నారు. ఆ కొద్ది మందిలో కూడా మార్పులు చోటు చేసుకుంటే ఎవరూ బోన్సాయ్‌లా మారకుండా తురాయి చెట్టుగా ఎదిగితే రచయిత్రి ఉద్దేశ్యం పూర్తిగా నెరవేరినట్లే.

**ఆధార గ్రంథాలు :**

1 అబ్బూరి ఛాయాదేవి కథలు

2 10 వ తరగతి పాఠ్యపుస్తకం 2010

3 Bonsai for beginners - peter chan